క్లుప్తంగా

సీపీని కలిసిన భూపాలపల్లి ఎస్పీ



వరంగల్ క్రైం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన పీ.కరుణాకర్.. వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీకి పుష్పగుచ్ఛం అందజేశారు.

విద్యుత్‌తో తస్మాత్ జాగ్రత్త

కాజీపేట: మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న క్రమంలో ప్రజలు విద్యుత్‌పై అప్రమత్తంగా ఉండాలని ఏఈ మురళి సూచించారు. కాజీపేట మండలం సోమిడి సబ్ స్టేషన్ ఆవరణలో బుధవారం ఆయన మాట్లాడుతూ నివాసాల్లో తడి చేతులతో విద్యుత్ పరికరాలు, తీగలను తాకొద్దని, దుస్తులు ఆరేసే తీగలకు విద్యుత్తు తీగలు తగలకుండా సరి చూసుకోవాలని కోరారు. విద్యుత్ స్తంభాలను తాకవద్దని, కరెంట్ సరఫరాలో అంతరాయం కలిగిందని నేరుగా ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు వెళ్లవద్దని, మోటార్ల వద్ద రైతులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సర్వీసు వైర్లు పొలాల్లో ఫెన్సింగ్ తీగలకు తగలకుండా చూసుకోవాలని వివరించారు.

ముంపు ప్రాంతాల సందర్శన



హన్మకొండ: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని ముంపు ప్రాంతాలను బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ సందర్శించారు. హనుమకొండలోని విడోస్ కాలనీ, సమ్మయ్య నగర్, హంటర్‌రోడ్డు, సాయినగర్, నాగేంద్రనగర్‌తో పాటు పలు ప్రాంతాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ముంపు ప్రాంత బాధితులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంతోషిమాత గార్డెన్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న ముంపు బాధితులకు స్నాక్స్ అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందం గౌడ్, నాయకులు యాదగిరి, రఘు, జగన్, నర్సింగ్, పవన్, గౌతం పాల్గొన్నారు.

మడికొండలో కొండేటి శ్రీధర్..



మడికొండ: గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ముంపునకు గురైన మడికొండలోని పలు ప్రాంతాలను బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ బుధవారం పరిశీలించారు. ఈమేరకు మడికొండలోని పలు కాలనీలను సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మడికొండ చౌరస్తా నుంచి పాత పోస్టాఫీస్ వరకు ఉన్న పలు ఇళ్లలోకి వరద నీరు చేరడంతో వారి ఇబ్బందులను అధికారులకు ఫోన్ చేసి వివరించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ కోకన్వీనర్ తాటిరెడ్డి రవీందర్‌రెడ్డి, నాయకులు గడ్డం మహేందర్, 46వ డివిజన్ అధ్యక్షుడు సురేష్, 64వ డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్, కేతిక సదానందం, గడ్డం కిరణ్, బైరి సతీష్, రాజేందర్, రాజేందర్, శివ, భాస్కర్, నరేష్ పాల్గొన్నారు.

వరద బాధితులకు పరామర్శ



వరంగల్ చౌరస్తా: వరంగల్ హంటర్‌రోడ్డులోని లోతట్టు ప్రాంతాల్లో కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు బుధవారం పర్యటించారు. వరదతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంతోషిమాత గార్డెన్‌లో పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులను పరామర్శించారు. భోజనం, వసతులపై ఆరా తీశారు. ఈమేరకు వారి అవసరాలకు రూ.20 వేలు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నల్లగొండ రమేష్, మీసాల ప్రకాశ్, కత్తెరశాల వేణుగోపాల్, నారగోని మురళి, స్వప్న, మడిపెల్లి కృష్ణ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మన్‌కు..

హసన్‌పర్తి: అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావును వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట రైతు రుణ విమోచన సమితి చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి..

హసన్‌పర్తి: మహాజన సోషలిస్ట్ పార్టీ హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ రాజారపు భిక్షపతిని డీబీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ బుధవారం పరామర్శించారు. భిక్షపతి కుమారుడు శ్రీరామ్ ఇటీవల మృతి చెందగా, అన్నాసాగరంలోని బాధితులను ఓదార్చారు.

హనుమకొండ చౌరస్తాలోని బస్టాప్ వద్ద నిలిచిన వరద



మత్తడి పోస్తున్న ఉర్సు చెరువు



నగరం జలమయం

ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలకు నగరం జలమయం అయింది. లోతట్టు ప్రాంతాల్లోకి వరద నీరు చేరింది. మురుగునీటితో కలిసి రోడ్లపై వర్షపు నీరు ప్రవహిస్తోంది. దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. వర్షాలకు నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సూచిస్తున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



హనుమకొండ భవానీనగర్‌లో నిలిచిన నీరు



వర్షంలో ముచ్చటిస్తున్న ప్రజలు



నీటిలో మునిగిన రాతికోట ఉత్తర ద్వారం



బట్టల బజార్‌లో నిలిచిన నీరు



కాశిబుగ్గలో నీటిని తోడిపోస్తున్న వృద్ధురాలు



హసన్‌పర్తి: ఇంటిలోకి చేరిన వరదనీరు



నేలకొరిగిన చెట్లను తొలగిస్తున్న బల్దియా డీఆర్‌ఎఫ్ సిబ్బంది



మడికొండ: అంబేద్కర్ విగ్రహం ఎదుట..

బీజేపీ మతోన్మాదంపై ప్రజలను అప్రమత్తం చేయాలి

వరంగల్ చౌరస్తా: మతోన్మాద విధానాలతో రాజకీయ లబ్ధి కోసం ప్రజలను చీల్చి హింసను ప్రేరేపించే బీజేపీ లాంటి పార్టీలపై ప్రజలను అప్రమత్తం చేయాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. మణిపూర్‌లో జరుగుతున్న అసాంఘిక మతోన్మాద అఘాయిత్యాలకు ప్రధాని మోదీ నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వరంగల్ అండర్ బ్రిడ్జికి సమీపంలోని ఓంకార్ భవన్‌లో ఎంసీపీఐ(యూ) నగర కార్యవర్గ సమావేశాన్ని సుంచు జగదీశ్వర్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. పార్టీ నాయకులు నర్ర ప్రతాప్, మంద రవి, బీఎల్ఎఫ్ వరంగల్ తూర్పు కన్వీనర్ ఐతం నాగేష్, గోరంటాల శరత్ బాబు, మల్లికార్జున్, ప్రభాకర్, రాజేందర్, నరసయ్య, పరిమళ గోవర్ధన్, రాజు, చందా యాకమ్మ, ప్రేమలత, కళ్యాణి, సురేందర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

ఈటల రాజేందర్ వ్యక్తి కాదు.. శక్తి



కాశిబుగ్గ: మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

కాశిబుగ్గ: బీజేపీ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఒక వ్యక్తి కాదని.. శక్తి అని, ఆయనను విమర్శించే అర్హత చింతాకుల బ్రదర్స్ అనిల్, సునీల్‌కు లేదని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కందిమల్ల మహేష్, బీజేపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి మంతెన అమరీష్ అన్నారు. ఓ సిటీలోని ఎర్రబెల్లి ప్రదీప్‌రావు క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశం మహేష్, అమరీష్ మాట్లాడుతూ చింతాకుల అనిల్, సునీల్ స్థాయిని మరిచి ఈటల రాజేందర్‌పై, బీజేపీపై మాట్లాడుతున్నారని విమర్శించారు. సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రత్నం కృష్ణ కిషోర్, ఆనంద్, ఉప్పల సురేందర్, తమ్మిశెట్టి క్రాంతి, మార్గం జనార్దన్, బండి సుజాత తదితరులు పాల్గొన్నారు.

వారి అవినీతి అందరికి తెలిసిందే!

వరంగల్ చౌరస్తా: బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లోకి చేరిన చింతాకుల బ్రదర్స్ అవినీతి అందరికి తెలిసిందేనని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ విమర్శించారు. వరంగల్ స్టేషన్ రోడ్డులోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో హరిశంకర్ మాట్లాడారు. కూరగాయల మార్కెట్‌లో అవినీతి బాగోతాన్ని బయట పెడుతామన్నారు.

పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి

హన్మకొండ: ఇంజనీరింగ్ సహా ఇతర ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న బీసీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు డిమాండ్ చేశారు. హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో బీసీ నాయకుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇంజనీరింగ్ చదివే బీసీ విద్యార్థులకు చెల్లించే ఫీజులపై పెట్టిన పదివేల లోపు ర్యాంకు నిబంధనలు, ఆంక్షలను ఎత్తివేసి పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని కోరారు. సమావేశంలో బీసీ నాయకులు ధారబోయిన సతీష్ నూతనకంటి ఆనందం, జితేందర్, యశ్వంత్ యాదవ్, వినయ్‌చారి, వేణుచారి పాల్గొన్నారు.



లేఖ విడుదల చేస్తున్న బీసీ నాయకులు

కేంద్రాన్ని నిరుద్యోగులు నిలదీయాలి



మాట్లాడుతున్న వెంకటేష్

న్యూశాయంపేట: దేశంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని సోషల్ మీడియా వేదికగా నిలదీయాలని ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) రాష్ట్ర సహాయ కార్యదర్శి గడ్డం వెంకటేష్ పిలుపునిచ్చారు. హనుమకొండ సుందరయ్య భవనల్‌లో సోషల్ మీడియా వర్క్‌షాప్‌ను బుధవారం నిర్వహించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగులకు ఏమీ చేయకుండానే బాగా పనిచేస్తున్నట్లు సామాజిక మాధ్యమాల్లో ఊదరగొడుతుందని, దాన్ని యువత ఎప్పటికప్పుడు ఎండగట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎస్.కిషోర్, కార్యదర్శి డీ.తిరుపతి, సుచందర్, చిరంజీవి, విజయ్‌కుమార్, సతీష్, కర్ణాకర్, దేవేందర్, అనిల్, ప్రణయ్, యువన్, సింధు తదితరులు పాల్గొన్నారు.

మహిళా కాంట్రాక్టు లెక్చరర్ల నిరసన

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని యూనివర్సిటీల కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మహిళా లెక్చరర్లు డిమాండ్ చేశారు. ఈమేరకు కళాశాల ఎదుట బుధవారం నిరసన తెలిపారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేసిన విధంగానే యూనివర్సిటీల కాంట్రాక్టు లెక్చరర్లను కూడా క్రమబద్ధీకరించాలని కోరారు. ఈనెల 27నుంచి కాకతీయ యూనివర్సిటీలోని పరిపాలన భవనం ఎదుట మహిళా కాంట్రాక్టు లెక్చరర్లు సమర దీక్షలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. సమావేశంలో అసోసియేషన్ల బాధ్యులు కరుణాకర్‌రావు, బైరి నిరంజన్, చిర్ర రాజు, వెంకటగోపినాథ్, మామిడి లింగయ్య, సీహెచ్.నాగేశ్వర్‌రావు, బీ.సతీష్, అరూరి సూర్యం, భిక్షపతి, సాధు రాజేష్ మంతిని శంకర్, సత్యజాల, రవి తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలి

రాష్ట్రంలోని యూనివర్సిటీల కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కాకతీయ యూనివర్సిటీలోని కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ (కుక్టా) అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్ డిమాండ్ చేశారు. కేయూలోని కోఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాలలో సమావేశం నిర్వహించారు.

ఆనంద నిలయానికి నూతన భవనం నిర్మించాలి



విద్యారణ్యపురి: హనుమకొండలోని ప్రభుత్వ ఆనంద నిలయం (అనాథ) హాస్టల్‌కు కొత్త భవనం నిర్మించాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు అనాథ నిలయం వద్ద బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్‌లో అనేక సమస్యలు ఉన్నాయని, దాంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హాస్టల్‌కు కొత్త భవనానికి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ కృషి చేయాలని కోరారు. స్వేరో బాధ్యులు ఎల్లూరి సాయికుమార్, శివకుమార్, సిద్దార్థ, నవీన్, భరత్ పాల్గొన్నారు.

ప్రధాని మోదీ ప్రసంగాన్ని వీక్షించాలి

కరీమాబాద్: రైతులను అండగా నిలవాలనే ఉద్దేశంతో పీఎంకేఎస్‌కే ప్రారంభం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చేయనున్న ప్రసంగాన్ని రైతులు వీక్షించాలని బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతిరెడ్డి కోరారు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి ప్రత్యక్ష ప్రసారానికి మామునూరు కేవీకేలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కిసాన్ సమ్మాన్ నిధికి సంబంధించిన 14వ విడత డబ్బులు రైతుల ఖాతాలలో జమ చేయడంతోపాటు సల్ఫర్‌పూత (యూరియా గోల్డ్)తో కూడిన యూరియా, దేశవ్యాప్తంగా 1.25 లక్షల కిసాన్ సమృద్ధి కేంద్రాలను రైతులకు అంకితం చేయనున్నారని వివరించారు.

సంక్షిప్తంగా

కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

కాజీపేట అర్బన్: పది రోజులుగా ఎడతెరిలేకుండా కురుస్తున్న వర్షాలతో పనులు ఆగిపోవడంతో నిస్సహాయ స్థితిలో ఉన్న భవన నిర్మాణరంగ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఎస్‌ఆర్‌కేఎస్ రాష్ట్ర కార్యదర్శి పంకెర్ల కుమారస్వామి డిమాండ్ చేశారు. కాజీపేట మండలం కడిపికొండలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజువారి పనులు చేస్తేనే కుటుంబం గడిచే పరిస్థితుల్లో జీవిస్తున్న భవన నిర్మాణ రంగంలోని పది రకాల కార్మికులకు ప్రభుత్వం నిత్యావసర సరుకులు అందించాలని కోరారు. తక్షణ సాయం కింద ప్రతి కార్మికుడికి రూ.5 వేలు ఇవ్వాలని తెలిపారు. ముంపు ప్రాంతాల్లో నివసిస్తున్న కార్మికులకు పునరావాసం కల్పించాలని, పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సూచించారు. కార్మికుల పిల్లలకు విద్యా, వైద్యం అందించాలన్నారు. కార్యక్రమంలో బీఎస్‌ఆర్‌కేఎస్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చైల్డ్ సిబ్బందిని కొనసాగించాలి

హన్మకొండ అర్బన్: చైల్డ్ లైన్ –1098లో అజస్ట్ స్టాఫ్ (పార్ట్ టైం) సిబ్బందిగా పనిచేస్తున్న వారిని కొనసాగించాలని చైల్డ్ లైన్ అజస్ట్ స్టాఫ్ సిబ్బంది మధు డిమాండ్ చేశారు. చైల్డ్‌లైన్‌లో ప్రస్తుతం పనిస్తున్న సిబ్బందినే కొనసాగించాలని జిల్లా సంక్షేమాధికారులకు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాలిచ్చినా ప్రస్తుతం పనిచేస్తున్న తనను పక్కన పెట్టి ఎన్జీవోలో పనిచేస్తున్న వారికి నియామక పత్రాలు అందజేయడం పలు అనుమానాలకు తావిస్తోందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. రీ వెరిఫికేషన్ చేసి ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బందిలో అర్హులైన వారికి కూడా నియామక పత్రాలు అందజేయాలని కలెక్టర్‌కు విన్నవించినట్లు చెప్పారు. జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకుంటే రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్‌ను ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

హసన్‌పర్తి: రాజకీయ లబ్ధి కోసం పేద రెడ్డి కులస్తులకు నష్టం జరిగే విధంగా మాట్లాడిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.. రెడ్డి కులస్తులకు క్షమాపణ చెప్పాలని రెడ్డి ఐక్యవేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు విరాటి దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గోపాలపురంలోని మాధవనగర్ కాలనీలో రెడ్డి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు శంకర్‌రెడ్డితో కలిసి దేవేందర్‌రెడ్డి బుధవారం మాట్లాడారు. రెడ్డి జాతికి జీవన్‌రెడ్డి క్షమాపణ చెప్పకుంటే రాజకీయ సమాధి కడుతామని హెచ్చరించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కేవలం రెడ్డి కులస్తులకే కాదని అగ్రవర్ణాలైన వైశ్యులు, బ్రహ్మణులు, వెలమ, కమ్మ, మర్వాడీ, క్షత్రియ కులస్తులకు కూడా వర్తిస్తోందని వివరించారు.

ఏసీపీ డేవిడ్‌రాజ్‌కు సన్మానం

కాజీపేట: కాజీపేట ఏసీపీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డేవిడ్‌రాజ్‌ను అల్ఫా ఒమేగా చర్చి వ్యవస్థాపకుడు బిషప్ జాన్ మార్కండేయ బుధవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఏసీపీ చేతుల మీదుగా పేద పిల్లలకు రెయిన్ కోట్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిఖిల్ జాన్, బొక్క రమేష్, ఆద్విక్, ఆకాన్ష్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ యువమోర్చా అధ్యక్షుడిగా విజయ్

కాజీపేట: కాజీపేట 62వ డివిజన్‌కు చెందిన సుంచు విజయ్‌ను యువ మోర్చా అధ్యక్షుడిగా నియమిస్తూ బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు ఆయనకు నియామక ఉత్తర్వులను డివిజన్ అధ్యక్షుడు భగవాన్‌దాస్ ఉపాధ్యాయ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు చిర్ర నర్సింగ్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి ఎండీ.చాంద్ పాషా, డివిజన్ ప్రధాన కార్యదర్శి కాయిత రాజ్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలుశిక్ష

కాజీపేట: కాజీపేట డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఇద్దరికి రెండు రోజుల పాటు జైలుశిక్ష విధిస్తూ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కె.విద్యాసాగర్ రావు తీర్పునిచ్చారు. స్థానిక ఇన్‌స్పెక్టర్ కే.సుజాత కథనం ప్రకారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 12 మందిని కోర్టులో హాజరుపర్చగా సయ్యద్ అక్బర్, పాశం నరేష్‌కు రెండు రోజుల జైలుశిక్ష, మరో 10 మందికి రూ.16,600 జరిమానా విధించినట్లు సీఐ వివరించారు.

వద్దిరాజు గణేష్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి

రామన్నపేట: బ్రాహ్మణ సమాజం నుంచి రాజకీయ ప్రాతినిధ్యం కోసం రాబోవు ఎన్నికల్లో వరంగల్ చెందిన ప్రముఖ న్యాయవాది, సామాజికవేత్త వద్దిరాజు గణేష్‌కు ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని బ్రాహ్మణ ఐక్య వేదిక ఏకగ్రీవంగా తీర్మానించిందని సంఘం నాయకులు తెలిపారు. నగరంలోని వీ కన్వెన్షన్‌లో వద్దిరాజు గణేష్ ఆధ్వర్యంలో త్రినగరి బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బ్రాహ్మణుల ఐక్యత చాటేందుకు ఆగస్టు 6న నగరంలో బ్రాహ్మణ సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. కార్యక్రమంలో తెలంగాణ అర్చక సంఘ అధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ, వల్లూరి పవన్‌కుమార్, సత్యమోహన్, వద్దిరాజు వెంకటేశ్వరావు, మోతుకూరి మనోహర్‌రావు, పొట్లపల్లి శ్రీనివాసరావు, చకిలం సుధాకర్, మధుకర్, రాజ్‌కుమార్, శ్రీనివాసచారి, సత్యమోహన్, విశ్వనాథం, శ్రీకాంత్, శరత్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

సైనికుల సాహసాలు ఆదర్శం



మాట్లాడుతున్న పింగిళి ప్రిన్సిపాల్ చంద్రమౌళి

హన్మకొండ అర్బన్: దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సైనికుల చేస్తున్న ధైర్య సాహసాలను ఎన్‌సీసీ కేడెట్లు ఆదర్శంగా తీసుకోవాలని పింగిళి కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి సూచించారు. నగరంలోని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో ఎన్‌సీసీ విభాగంగా ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ రామకృష్ణారెడ్డి, ఎన్‌సీసీ విభాగం ఇన్‌చార్జ్ కల్పన, ప్రొఫెసర్లు శ్రీనివాస్, పల్లవి, రాజేశ్వరి, ఎన్‌సీసీ అండర్ ఇన్‌చార్జ్ ఆఫీసర్ అర్చన పాల్గొన్నారు.

కార్గిల్ అమరులకు నివాళి

హన్మకొండ: కార్గిల్ యుద్ధ అమరవీరులకు హనుమాన్‌నగర్ వాసులు బుధవారం శ్రద్ధాంజలి ఘటించారు. బీఆర్‌ఎస్ నాయకుడు చల్ల వెంకటేశ్వర్ రెడ్డి పార్టీ నాయకులు, కాలనీవాసులు కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. కార్యక్రమంలో మొట్ల మనోహర్, కుమార్‌రెడ్డి, మాదారపు ఉదయ్‌కిరణ్, చిర్ర శ్రవణ్, వెంకటేష్, రణదీర్, రాము, రాజు పాల్గొన్నారు.

సైనికులకు అండగా నిలుద్దాం

ఖిలా వరంగల్: మాతృభూమిని రక్షించే సైనికులకు అండగా నిలుస్తూ అర్హులైన వారు సైన్యంలో చేరి దేశ రక్షణ కోసం అంకితభావంతో పనిచేయాలని సామాజిక న్యాయవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు.

ఉపాధిహామీ చట్టం రద్దుకు మోదీ కుట్ర



జెండాను ఆవిష్కరిస్తున్న వెంకట్రాములు

న్యూశాయంపేట: ఉపాధి హామీ చట్టానికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రద్దు చేసేందుకు కుట్ర పన్నుతోందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల మల్లేశ్ ఆరోపించారు. హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ కార్యాలయంలో బీకేఎంయూ హనుమకొండ జిల్లా ప్రథమ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఎల్లేశ్ అధ్యక్షతన బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీకేఎంయూ జెండాను జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకటరాములు ఆవిష్కరించగా, ముఖ్యఅతిథిగా మల్లేశ్ మాట్లాడారు. దేశంలోని వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు కర్రె భిక్షపతి, లింగారెడ్డి, టీ.భిక్షపతి, లక్ష్మణ్, మునగాల భిక్షపతి, రాములు, ఓదెలు, తిరుపతి, రాజమణి, శంకర్ నాయక్, రమాదేవి, దీనా, స్వామి పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

కేయూ క్యాంపస్: విద్యార్థులు శాస్త్రీయ ఆలోచన దృక్పథాన్ని కలిగి ఉన్నప్పుడే సమస్యలను పరిష్కరించుకోవడం సులువవుతుందని కాకతీయ యూనివర్సిటీ సీడీసీ డీన్, సైకాలజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ రాంచంద్రం అన్నారు. కాకతీయ యూనివర్సిటీ ఎస్‌డీఎల్‌సీఈ సెమినార్ హాల్‌లో సైకాలజీ (రెగ్యులర్) విద్యార్థుల ఫేర్‌వెల్ డే వేడుకలు బుధవారం జరిగాయి. కార్యక్రమంలో కేయూ సైకాలజీ అధ్యాపకులు డాక్టర్ మాలతి, డాక్టర్ సంపత్‌రెడ్డి, డాక్టర్ ఆల్ఫాకుమారి, డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడారు. విద్యార్థులు ప్రవీణ్, ఆకాష్, రాజ్‌కుమార్, నగేష్, వినయ్, శశికుమార్, జ్యోతికుమార్, రాకేష్, హర్షిని, రోషిని, హైమా, తేజస్వి, ప్రణయ, మంగ, మెర్సి, మానస, సత్య తదితరులు పాల్గొన్నారు.



ఫేర్‌వెల్ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు

మణిపూర్‌లో శాంతిభద్రతలు కాపాడండి



నయీంనగర్: మాట్లాడుతున్న అబ్దుల్ హలీం



హన్మకొండ: ధర్నా చేస్తున్న నాయకులు, మహిళలు

నయీంనగర్: మణిపూర్‌లో శాంతిభద్రతల పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని, సున్నితమైన సమస్యలను శాంతియుత చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు ఎండీ.అబ్దుల్ హలీం విజ్ఞప్తి చేశారు. ఈమేరకు హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులను సమాజంలోని బడుగు, బలహీన వర్గాలను అణిచివేసేందుకు ఒక సాధనంగా ఉపయోగించుకోవడం దారుణమైన విషయమని వాపోయారు. సంఘం బాధ్యులు అబ్దుల్ ఆనంద్ హసన్, వాహాజ్ ఉల్‌హక్, ఉమర్‌ఫారూఖ్, అలీం పాల్గొన్నారు.

ప్రధాని మోదీ మౌనం వీడాలి

హన్మకొండ: మణిపూర్‌లో అమానవీయ ఘటనలపై ప్రధాని నరేంద్ర మోదీ మౌనం వీడాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల మహాసేనా రాష్ట్ర అధ్యక్షురాలు దామెర కరుణ డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా కరుణ మాట్లాడుతూ మణిపూర్‌లో శాంతి భద్రతల పరిరక్షణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. కొంగర అనిల్ కుమార్, జన్ను ఈర్మియా, డీఎస్ ప్రభాకర్, రాచపల్లి ధర్మేందర్, అంజలి, గుర్రపు శ్రావణి, దామెర పూర్ణ, రజియా, మిల్లీ, సునీత, ఈశ్వరమ్మ, రసీనా, అనిత, రెహానా బేగం, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.